క్లుప్తంగా

భగవద్గీతలో ప్రతి సమస్యకు పరిష్కారం


ప్రవచనాలు చెబుతున్న గోవిందరావు

సారవకోట: శ్రీకృష్ణ పరమాత్మ బోధించిన భగవద్గీతలో మనం నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న ప్రతీ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని గజపతినగరానికి చెందిన ఆధ్యాత్మికవేత్త గోవిందరావు అన్నారు. మండలంలోని కిన్నెరవాడ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో అర్చకులు సిద్దయ్య స్వామి ఆధ్వర్యంలో సోమవారం సత్సంగం నిర్వహించారు. గోవిందరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భగవద్గీత పారాయణం చేయాలన్నారు. యువత ఆధ్యాత్మిక వైపు దృష్టి సారించాలని, మొబైల్స్‌కు దూరంగా ఉండాలన్నారు. పెరుమాళ్ల రాంబాబు, వెంకటరమణ, రామదాసు, రామచంద్రరావు, లక్ష్మణరావు తదితరులు ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు.

ఎన్‌సీసీతో నాయకత్వ లక్షణాలు


ఎన్‌సీసీ క్యాడెట్లకు యూనిఫాం పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్

నరసన్నపేట: ఎన్‌సీసీలో చేరిన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు మెరుగ్గా ఉంటాయని నరసన్నపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.లత అన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులు దేశ సేవలోనూ, సామాజిక సేవలోనూ భాగస్వామ్యం కావాలన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్‌సీసీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్లకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ కమెండర్ జి.రవికుమార్, అధ్యాపకులు పి.అన్నాజీరావు, పి.త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

నియోనెటల్ సేవలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న 108 నియోనెటల్ అంబులెన్స్ సిబ్బంది

పాతపట్నం: ఒక రోజు నుంచి రెండేళ్ల వయస్సు గల పిల్లలకు 108 నియోనెటల్ అంబులెన్స్ వాహనం ఉపయోగపడుతుందని 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గంగువాడ పీహెచ్‌సీ వైద్యులకు, సిబ్బందికి నియోనేటల్ అంబులెన్స్‌పై సోమవారం అవగాహన కల్పించారు. ఈ అంబులెన్స్‌లో సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఇంక్యూబేటర్, మోనిటర్, సిరంజ్ పంప్, ఇన్ఫ్యూజన్ పంప్, ఆక్సిజన్ సదుపాయాలు ఉన్నాయని, గిరిజన ప్రాంతంలో ఉపయోగించుకోవాలన్నారు. టెక్కలి జిల్లా ఆస్పత్రిలో అందుబాటులో ఉంటుందన్నారు. ఈఎంటీ డి.శ్రీనివాసరావు, పైలెట్ ఎం.దుర్గారావు, సీహెచ్‌ఓ సింహాచలం, రోజా, బి.నీరజ, ఫార్మాసిస్ట్ సావిత్రి, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

180 మందికి వైద్య పరీక్షలు


మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, తదితరులు

నరసన్నపేట: స్థానిక కల్వరి బాప్టిస్టు చర్చి ఆవరణలో హ్యూమన్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరిమిత ఫీజుతో బాడీ చెకప్ హెల్త్ క్యాంప్ సోమవారం నిర్వహించారు. 180 మందికి వైద్య పరీక్షలు చేసి హెర్బల్ కేర్ సంస్థకు చెందిన మందులు ఉచితంగా అందించారు. ఈ హెల్త్ చెకప్ క్యాంప్‌ను ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ సభ్యులు చింతు అన్నపూర్ణ ప్రారంభించారు. హ్యూమన్ కేర్ ఫౌండేషన్‌కు చెందిన వైద్యులు, కల్వరి బాప్టిస్టు చర్చి పాస్టర్ డేవిడ్, వైఎస్సార్‌సీపీ నాయకులు కేసీహెచ్‌బీ గుప్త, పాగోటి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులకు ప్రతిపాదన

ఎల్.ఎన్.పేట: మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలకు నాడు -నేడు పనులు మంజూరు చేయాలని కోరుతూ ప్రతిపాదనలు పంపించామని ఐసీడీఎస్ సీడీపీఓ యు.విమల కుమారి సోమవారం తెలిపారు. ఎల్.ఎన్.పేట మండలంలోని బసవరాజుపేట, బొరమాంబాపురం, డొంకలబడవంజ, గొట్టిపల్లి-2, జాడుపేట, కరకవలస-1, కవిటి, కోవిలాం, కుశమలపాడు, ఎల్.ఎన్.పేట-2, ఎల్.ఎన్.పేట-3, మిరియాపల్లి, మోదుగువలస, పెద్దకోట, పూశాం, సిద్ధాంతం, శ్యామలాపురం, యంబరాం, కృష్ణాపురం, జగన్నాథపురం, కొమ్మువలస కాలనీ, ఎల్.ఎన్.పేట-4, గొట్టిపల్లి, బిడ్డికిపేట అంగన్‌వాడీ కేంద్రాల్లో నాడు-నేడు పనులు చేపట్టేందుకు ప్రతిపాదించామన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో విద్యుత్ సౌకర్యంతోపాటు కనీస సదుపాయాలను కల్పించటం, భవనాలను సరికొత్తగా తయారు చేయటం జరుగుతుందన్నారు.

శివోహం


మెళియాపుట్టి: చాపరలో విద్యుత్ కాంతులతో మెరుస్తున్న శివాలయం


జలుమూరు: శ్రీముఖలింగం ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు


నరసన్నపేట: సంతపేటలోని భ్రమరాంబికా సమిత మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


కొత్తూరు: మెట్టూరు బిట్-1 నీలకంఠేశ్వర ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు


జలుమూరు: ముఖలింగంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎస్పీ జి.ఆర్.రాధిక

- భక్తిశ్రద్ధలతో రెండో కార్తీక సోమవారం పూజలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు

కార్తీక మాసం రెండో సోమవారం ఆలయాలన్నీ శివ నామంతో మార్మోగాయి. ఆలయాల వద్ద వేకువ జామునుంచే భక్తులు బారులు తీరారు. శివునికి క్షీర, జల, రుద్రాభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పలు ఆలయాల వద్ద భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


పాతపట్నం: నీలమణిదుర్గ ఆలయంలో దీపాలను వెలిగిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


బూర్జ: కురిమిపేట శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు


సారవకోట: అంగూరు శివాలయంకు బారులు తీరిన భక్తులు


జలుమూరు: శ్రీముఖలింగంలో క్యూలో వేచి ఉన్న భక్తులు


ఎల్.ఎన్.పేట: మొదుగువలస శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు


ఆమదాలవలస రూరల్: సంగమేశ్వర ఆలయం వద్ద పూజల కోసం వేచి ఉన్న భక్తులు


జలుమూరు: శ్రీముఖలింగంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దేవదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్ సూర్యప్రకాశ్


జలుమూరు: శ్రీముఖలింగం ఆలయ ఆవరణలో ఉన్న భక్తులు


పాతపట్నం: మండల కేంద్రంలోని నీలకంఠేశ్వర ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు


జలుమూరు: శ్రీముఖలింగం ఆలయ ఆవరణలో కీర్తనలు ఆలపిస్తున్న తెలికిపెంట భజన బృందం


సరుబుజ్జిలి: పెద్దపాలెం భ్రమరాంబికామల్లికార్జున స్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు


సరుబుజ్జిలి: పురుషోత్తపురంలోని ఉమాకామేశ్వర ఆలయంలో పూజ నిర్వహిస్తున్న భక్తులు

పేదల జీవితాల్లో వెలుగులు


సంక్షేమ పథకాలను వివస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

ఆమదాలవలస: పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థతో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని శ్రీనివాసాచార్యులపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన వారికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ సాంకేతికపరమైన కారణాలతో అర్హులైన లబ్ధిదారులు సంక్షేమానికి దూరం కాకుండా చూడాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరువ చేయడానికి సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు ఉన్నాయనే విశ్వాసాన్ని ప్రజల్లో నింపాలన్నారు. సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలు అందించడంతో ప్రజల్లో వైఎస్సార్‌సీపీకి మంచి గుర్తింపు ఉందన్నారు. సీఎం జగన్ అంటేనే ప్రజలకు ధీమా అని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు అమలు చేస్తున్న పథకాలే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి శ్రీరామరక్ష అన్నారు. ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే జమ చేయడం వల్ల ఎక్కడా దళారీ వ్యవస్థ లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గురుగుబెల్లి ప్రభాకరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గురుగబెల్లి నీలారావు, మెట్ట ఆనందరావు, గురుగుబెల్లి అప్పలనాయుడు, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఈఓపీఆర్డీ డి.గోవిందరావు, ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్, పంచాయతీ కార్యదర్శి బి.నాగరాజు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

రూ.1.20 కోట్లతో అభివృద్ధి


మాట్లాడుతున్న సర్పంచ్ వేణుకుమారి

పాతపట్నం: పాతపట్నం మేజర్ పంచాయతీలో రెండున్నరేళ్లల్లో రూ.1.20 కోట్లలతో అభివృద్ధి పనులు చేపట్టామని సర్పంచ్ శిర్ల వేణుకుమారి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో వార్డు మెంబర్లతో కలిసి సోమవారం విలేకరులతో మాట్లాడారు. రూ.35 లక్షలతో తెలుకల వీధి నుంచి ఎస్సీ వీధి వరకు ప్రధాన డ్రైనేజీ, రూ.15 లక్షలతో సీసీ రహదారులు, డ్రైనేజీ పనులు చేపట్టామన్నారు. రూ.25 లక్షలతో పంచాయతీ కార్యాలయం పక్కన ఉన్న బస్టాండ్‌లో సులబ్ కాంప్లెక్స్‌ను నిర్మించామన్నారు. నీలమణిదుర్గ అమ్మవారి పండగలను విజయవంతం చేశామన్నారు. పండగల్లో డ్రైనేజీ, శానిటేషన్, విద్యుత్, తాగునీరు వంటివి ప్రజలకు ఇబ్బందులు లేకుండా అందజేశామన్నారు. పంచాయతీల్లో ఉన్న ప్రభుత్వ భూములను పరిరక్షించామన్నారు. పంచాయతీని అభివృద్ధి చేస్తుంటే కొంత మంది ఓర్వలేక అడ్డుకుంటున్నారన్నారు. వార్డు మెంబర్లు అర్జున్‌పాడి, సుధాకర్, కాంతరావు, జి.లక్ష్మి, మాజీ ఎంపీటీసీ ఎస్.జోగారావు, శిర్ల ప్రభాకరరావు పాల్గొన్నారు.

శ్రీముఖలింగం హుండీ ఆదాయం రూ.1.95 లక్షలు

జలుమూరు: శ్రీముఖలింగం ఆలయంలో కార్తీక మాసం రెండో సోమవారం హుండీ ఆదాయం రూ.1,95,467 వచ్చినట్లు ఈఓ పి.ప్రభాకరరావు తెలిపారు. ఇందులో ప్రత్యేక దర్శనానికి రూ.86,300, స్థలపురాణం, పుస్తకాల విక్రయం ద్వారా రూ.1,520, కేశఖండనానికి రూ.1,000, స్వామివారి ఫొటోలకు రూ.1,360, ప్రసాదం రూ.21,570, గుడ్డ హుండీ ద్వారా రూ.83,717ల ఆదాయం వచ్చిందన్నారు.

బాధితులకు రక్షణ కల్పించాలి

పోలాకి: చీడివలసలో ఇటీవల దళిత మహిళ కాయ పార్వతిపై జరిగిన దాడిలో నిందితులను అరెస్ట్ చేసి, బాధితులకు రక్షణ కల్పించాలని ఏపీ కార్మిక సంఘం సోమవారం డిమాండ్ చేసింది. ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారావు ఆధ్వర్యంలో పోలాకి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలాకి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఎస్‌ఐ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. దళిత సంఘ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

టేకు చెట్ల నరికివేతపై కేసు నమోదు

పాతపట్నం: పాతపట్నం ఐటీడీఏ గెస్ట్ హౌస్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఉన్న నాలుగు టేకు చెట్లు నరికివేతపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ మహమ్మద్ యాసిన్ సోమవారం తెలిపారు. ఈ నెల 25వ తేదీ ఉదయం పాతపట్నం ఐటీడీఏ గెస్ట్ హౌస్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో నాలుగు టేకు చెట్లు గుర్తి తెలియని వ్యక్తులు నరికివేశారు. వీటి విలువ సుమారు రూ.60 వేల విలువ ఉంటుందన్నారు. టేకు చెట్ల నరికివేతపై ఎస్టీ బాలుర వసతిగృహం వర్డెన్ కె.నారాయణరావు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఎల్.ఎన్.పేట: ప్రతి ఒక్కరూ ఏడాదికి ఐదు మొక్కలను నాటి, వాటిని పెంచే బాధ్యత తీసుకోవాలని లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్, దివ్యాంగ ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.కె.మిశ్రో అన్నారు. మండలంలోని తురకపేట గ్రామంలో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని ఖాళీ స్థలంలో నాటేందుకు అవసరమైన మొక్కలను సోమవారం స్థానిక గ్రామ వలంటీర్ సీపాన వాసుదేవరావుకు అందజేశారు. మొక్కలను పెంచే బాధ్యత, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

శాస్త్రోక్తంగా గాయత్రీ యజ్ఞం


గాయత్రీ యజ్ఞంలో పాల్గొన్న దంపతులు

కొత్తూరు: మండల కేంద్రంలో సోమవారం గాయత్రీ యజ్ఞం శాస్త్రోక్తంగా నిర్వహించారు. హరిద్వారకు చెందిన గాయత్రీదేవి ఉపవాసుల ఆధ్వర్యంలో యజ్ఞాన్ని స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి, లక్ష్మణరావు దంపతుల నేతృత్వంలో 28 మంది దంపతులతో చేపట్టారు. ముంబాయిలో 2024 ఫిబ్రవరి 21వ తేదీన విశ్వహిందూ పరిషత్ నిర్వహించనున్న ఆశ్వమేధ యోగంలో భాగంగా ఈ యజ్ఞం చేపట్టినట్లు ఉపవాసులు శివాజి, సందీప్, ఆదినారాయణ తెలిపారు.

నేడు ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు

జలుమూరు: మండలంలోని హరికృష్ణమ్మపేటలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు న్యాయ సేవా సంఘం కోటబొమ్మాళి ఆధ్వర్యంలో ప్రేత్యక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించనున్నారు. ఈ మేరకు మండల లీగల్ సర్వీస్ కమిటీ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు, మండల అధికారులు పాల్గొంటారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'ఆడుదాం ఆంధ్రా' కిట్లు పంపిణీ


జలుమూరు: కిట్లు అందజేస్తున్న ఎంపీపీ గోపి


నరసన్నపేట: క్రీడా కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ


సరుబుజ్జిలి: క్రీడాపరికరాలను అందజేస్తున్న ఎంపీడీఓ

జలుమూరు: 'ఆడుదాం ఆంధ్రా' కిట్లతో యువతకు ఎంతో ప్రయోజనం కలగనుందని ఎంపీపీ వాన గోపి అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో 24 సచివాలయాలకు సంబంధించి క్రీడా కిట్లు సోమవారం పంపిణీ చేశారు. క్రికెట్, వాలీబాల్, షటిల్‌కు సంబంధించిన కిట్లు ఉంటాయన్నారు.

నరసన్నపేట:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ఆటల్లో ఆసక్తి కలిగిన వారందరూ భాగస్వామ్యం కావాలని, మండలంలో విజయవంతం చేయాలని ఎంపీపీ ఆరంగి మురళి, ఎంపీడీఓ బి.మధుసూదనరావు కోరారు. మండలంలో 24 సచివాలయాలకు మంజూరైన క్రీడా కిట్లు సోమవారం పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ సోమవారం నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఒక్కో గేమ్‌లో కనీసం రెండు జట్లు ఉండాలన్నారు. ఐదు ఆటల్లో పోటీలు సచివాలయ స్థాయి నుంచి నిర్వహిస్తున్నామన్నారు. ఈఓపీఆర్డీ రామకృష్ణారావు, నరసన్నపేట ఈఓ చిన్నారావు, ఉర్లాం కార్యదర్శి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: ప్రభుత్వం సచివాలయాల ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ మురళీమోహన్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం క్రీడా పరికరాలు పంపిణీ చేశారు. ప్రతీ సచివాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోటీల్లో పాలొనేవారు 15 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలని, సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. డిసెంబర్ 15 నుంచి పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

కొత్తూరు: మండలానికి మంజూరైన జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని హౌసింగ్ ఏఈ గణేష్‌కు ఎంపీడీఓ పావని సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సవర సావత్రి ఆధ్వర్యంలో జగనన్న కాలనీలు, ప్రభుత్వ భవనాల ప్రగతిపై సోమవారం సమీక్ష నిర్వహించారు. హౌసింగ్, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ ఇంజినీరింగ్ సహాయకుతో మాట్లాడి వివరాలు సేకరించారు. వచ్చే ఏడాది జనవరి లోగా కాలనీ ఇళ్లు పూర్తిచేయాలన్నారు. నిర్మాణాలు పూర్తిచేసిన ఇళ్లకు మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు తప్పనిసరిగా నిర్మించాలన్నారు. మండలంలోని ఇంతవరకు పూర్తికాని గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లతో పాటు పలు భవనాల నిర్మాణాలు పూర్తిచేయాలని పీఆర్ జేఈ దుర్గాప్రసాద్‌కు సూచించారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


భాస్కరరావుకు ఆర్థికసాయం అందజేస్తున్న సంఘం సభ్యులు

పొందూరు: పొందూరు పంచాయతీ జోగన్నపేట గ్రామానికి చెందిన కుప్పల భాస్కరరావుపై 15 రోజుల క్రితం చెట్టు కొమ్మ పడి కాలు విరిగింది. అదే గ్రామానికి చెందిన సూర్యోదయ యువజన సంఘం సభ్యులు రూ.14,100 ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు. సంఘం సభ్యులు గోపాల్, రాంబాబు, శివ, ఆదినారాయణ, శ్రీను, పోతయ్య, సురేష్, శేఖర్, రామారావు, రాజు, జగదీష్, ప్రసాద్, క్రుపవర్మ, కిరణ్, ఉదయ్, సాయి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌పీఎం నంబర్లు ఇవ్వాలి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళిత సంఘాల నాయకులు

పొందూరు: కింతలి గ్రామంలో 58 మంది దళిత రైతులకు డీపట్టా భూములు ఉన్నాయని, వాటికి ఎల్‌పీఎం నంబర్లు ఇవ్వాలని దళిత సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌కు వినతిపత్రం అందించారు. భూములు తాతతండ్రుల నుంచి సాగుచేస్తున్నట్లు తెలిపారు. వారసుల పేర్లతో ఎస్ఎల్ఆర్లు, ఎఫ్ఎంబీల్లో పేర్లు ఉన్నప్పటికీ రీసర్వేలో పేర్లు నమోదు చేయలేదన్నారు. మరలా రీసర్వే చేపట్టి ఎల్‌పీఎం నంబర్లు ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో 58 మంది రైతులు, దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సాకేటి నాగరాజు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కంఠ వేణు పాల్గొన్నారు.